క్లుప్తంగా

ఘనంగా ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో మంగళవారం ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంపస్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట వర్సిటీ ఎన్‌ఎస్‌యూఐ కమిటీ ఉపాధ్యక్షుడు సాగర్‌నాయక్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎన్‌ఎస్‌యూఐ ఎల్లప్పుడు ఉద్యమిస్తుందన్నారు. యూనివర్సిటీలోని అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశామన్నారు. నాయకులు మహేష్, రాజేందర్, మంద నవీన్, కుశ కుమార్, శ్రీను రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో..



ధర్పల్లి: మండల కేంద్రంలో మంగళవారం ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులు జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. దేశంలోనే ఎన్‌ఎస్‌యూఐ అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఆవిర్భవించిందని అన్నారు. నాయకులు షేక్ ఆశిష్, రమణ , దినకర్, ఆర్మూర్ బాలరాజ్, శ్రీనివాస్ ,రంజిత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు నిర్భయంగా వేయాలి



నిజామాబాద్‌నాగారం: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అందరు నిర్భయంగా ఓటేయ్యాలని తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు బానోత్ ప్రేమ్‌లాల్ పేర్కొన్నారు. వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఓటును సక్రమంగా వాడుకోవాలని కోరారు. డబ్బులు, తాయిలాలకు తలొగ్గొద్దని కోరారు. సంఘ ప్రతినిధులు వేముల శేఖర్, ప్రకాష్ ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



ఖలీల్‌వాడి: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బీజేపీ విధానాలను ఓడించి ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. నగరంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ తన ఆధిపత్యాన్ని కొనసాగించటానికి స్వతంత్ర సంస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీ తదితర సంస్థలను ప్రత్యర్థి పార్టీల నాయకులపై దాడులు నిర్వహించడానికి, వారిని అరెస్టు చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. ప్రజల్లో విద్వేషాలను పెంచి తిరిగి మూడోసారి అధికారంలోకి రావడానికి మత ఉద్రిక్తతలకు పాల్పడుతుందన్నా రు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని రక్షించుకోవటానికి ప్రజలందరూ కలిసి రావాలన్నారు. నాయకులు వెంకటేష్, నూర్జహాన్,శంకర్‌గౌడ్, గంగాధర్ ఉన్నారు.

రామాలయానికి విరాళం

వర్ని: జలాల్పూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామాలయానికి మంగళవారం జలాల్పూర్ తాజా మాజీ సర్పంచ్ అనిత వెంకట్ గౌడ్ రూ.లక్ష 25 వేల విరాళాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మోపాల్‌లో ఎడ్లబండ్ల ప్రదర్శనలో పాల్గొన్న ప్రజలు



డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో..



సిరికొండలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు

ఘనంగా ఉగాది వేడుకలు

- ఆలయ ప్రాంగణాల్లో పంచాంగ పఠనం నిర్వహించిన వేద పండితులు
- ఆకట్టుకున్న ఎడ్లబండ్ల ప్రదర్శనలు

సాక్షి నెట్‌వర్క్, నిజామాబాద్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో మంగళవారం శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని మండలాలు, గ్రామాల్లో ఉదయం ప్రజలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది పచ్చడి సేవించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయాల ప్రాంగణాల్లో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లను అలంకరించి ఊరేగించారు. వీడీసీల ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ చేశారు. వేదపండితులు పంచాంగ పఠనం నిర్వహించారు. పలు గ్రామాల్లో కళాకారులు వేసిన జడకొప్పు కోలాటం ప్రజలను ఆకట్టుకుంది. మోపాల్ మండలం సిర్‌పూర్‌లో రథోత్సవం నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి లక్ష్మీనర్సింహా ఆలయంలో జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సిరికొండ మండలంలోని సర్పల్లితండాలో శివలింగం వద్ద బంజారాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగ్‌బండార్ నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. జక్రాన్‌పల్లి మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి, కొలిప్యాక్ గ్రామా హనుమాన్ స్వాములు శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా హనుమాన్ స్వాములు చేసిన నృత్యాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని పాత కలెక్టరేట్ ఆవరణలోగల నవదుర్గ దేవి ఆలయంలో టీఎన్‌జీవోస్‌ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, ఆలయ కమిటీ చైర్మన్ అలుక కిషన్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం నిర్వహించారు. సంఘ ప్రతినిధులు అమృత్‌కుమార్, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, నాయకులు ఆకుల ప్రసాద్, పోల శ్రీనివాస్, సతీష్, దినేష్ బాబు, ఉమా కిరణ్, విశాల్‌రెడ్డి, గురుచరణ్, హనుమాన్ దాస్, నరేష్ పాల్గొన్నారు. గాజుల్‌పేట్ నవ్య బుక్ స్టాల్ యజమాని మల్లమ్మగారి గంగాధర్ బ్రాహ్మణులకు ఉచితంగా కొత్త పంచాంగం బుక్స్‌ను పంపిణీ చేశారు. కిసాన్‌గంజ్ పట్టణ ఆర్యవైశ్య సంఘం భవనంలో నిర్వహించిన పంచాంగ శ్రావణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్‌పాల్ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. పంచాంగ శ్రవణం చేసిన సిద్ధాంతిని ఎమ్మెల్యే సన్మానించారు.



నల్లవెల్లి గ్రామంలో..



సుద్దపల్లిలో కళాకారుల జడకొప్పు కోలాటం



కొండూర్ గ్రామంలో..



పడకల్ గ్రామంలో..



గోవిందపల్లిలో..



మంచిప్పలో..



ఈస్ట్ బ్యాంక్‌కాలనీలో..



నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల ఆలయంలో..



జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో..



బ్రాహ్మణ్‌పల్లిలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహిస్తున్న స్వాములు



కొలిప్యాక్ గ్రామంలో..



ధర్పల్లిలో ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్న పద్మశాలి కులస్తులు

హిందువులకు ఉగాదే కొత్త సంవత్సరం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్ సిటీ: హిందువులకు ఉగాది కొత్త సంవత్సరమని, ఇప్పటి నుంచి అన్ని పండుగ లు మొదలవుతాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా అన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నగరంలోని శంభులింగేశ్వర ఆలయంలో ఉగాది సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉగాది పచ్చడి వితరణలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షడ్రుచుల మాదిరిగానే జీవితంలో కూడా సుఖసంతోషాలు కలగలిస్తేనే పరిపూర్ణం అవుతుందన్నారు. ఆలయం చైర్మన్ గాండ్ల లింగం, ఈవో రవీంధర్ గుప్తా, వీహెచ్‌పీ కార్యవహ ధాత్రిక రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగళ్ల లక్ష్మీనారాయణ, నాయకులు భాస్కర్, హరీష్‌రెడ్డి, భూమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఉగాది పచ్చడి వితరణ చేస్తున్న ఎమ్మెల్యే

ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్‌రూరల్: శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆకాంక్షించారు. మండలంలోని గూపన్‌పల్లి హనుమాన్ ఆలయంలో ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో ప్రజలందరూ జీవించాలని కోరారు. వర్షాలు సమృద్ధిగా పడి పాడిపంటలు విరజిల్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగెట్ శేఖర్‌గౌడ్, మునిపల్లి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవ్‌రెడ్డి పాల్గొన్నారు.



గూపన్‌పల్లిలో పంచాంగశ్రవణంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి



కిసాన్‌గంజ్‌లో సిద్ధాంతిని సన్మానిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ





నిజామాబాద్ నగరంలో బ్రాహ్మణులకు పంచాంగాలను పంపిణీ చేస్తున్న దాతలు



హిందూవాహిని ఆధ్వర్యంలో పచ్చడి వితరణ



సర్పల్లితండాలో పూజలు చేస్తున్న బంజారాలు

గిరి పుత్రులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: గిరి పుత్రులకు అండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. రూరల్ మండలంలోని మల్కాపూర్ తండాలో మంగళవారం జగదాంబ ఆలయ 27వ వార్షికోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజలు, భోగ్‌బండార్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల గురించి ఆలోచిస్తుందని, రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు అవుతుందని పేర్కొన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే చెందుతుందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఎంపీ అర్వింద్ ఏ ఒక్క గ్రామానికి ఒక్క రూపాయి కూడా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయలేదని తెలిపారు. అనంతరం కొత్తపేట తండాలో నూతనంగా రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపనకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండావాసులు తమ తండాలో సమస్యలపై ఎమ్మెల్యేకు వినతులను అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కిసాన్ కేత్ అధ్యక్షుడు ముప్పగంగారెడ్డి, పీసీసీ డెలిగెట్ బాడ్సి శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఎల్లయ్య, నాయకులు నరేష్, సురేష్, హనుమాన్, పూర్ణచందర్, తిమ్మయ్య పాల్గొన్నారు.



కొత్తపేట తండాలో భోగ్‌బండార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

రసవత్తరంగా కుస్తీ పోటీలు



రుద్రూర్: కోటగిరి మండలం యాద్‌గార్‌పూర్‌లో మంగళవారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించిన కుస్తీ పోటీలు రసవత్తరంగా సాగాయి. ప్రతి ఏడాది గ్రామంలో ఉగాది పర్వదినం సందర్భంగా కుస్తీ పోటీలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. రూ. 10 నుంచి ప్రారంభమైన పోటీలు రూ.వెయ్యి వరకు కొనసాగాయి. పోటీల్లో పాల్గొనడానికి సమీప గ్రామాల నుంచి కుస్తీ వీరులు తరలి వచ్చారు. గ్రామ పెద్దలు మిర్జాపూర్ చిన్న సాయన్న, పుల్కంటి కిష్టయ్య, మల్లెపూల సాయగౌడ్, ఉషం సాయిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,200	వెండి (కిలో)	83,500
22 క్యారెట్స్	66,600	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	30	50	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	30	60	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	20	40
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	240	మటన్	800

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 10.25, 1.30, 4.35, 7.40, 10.45
స్క్రీన్-2	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.45, 1.40, 4.40, 10.30, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (తెలుగు) 7.45
స్క్రీన్-3	భరత నాట్యం (తెలుగు) - 1.40, టిల్లు స్క్వేర్ (తెలుగు) - 4.40, మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)- 7.30, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 11.45, 3.10, 6.35, 10.00
స్క్రీన్-2	గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-తెలుగు) - 11.20, 2.00, గాడ్జిల్లా ఎక్స్ కాంగ్ (3డీ-ఇంగ్లిష్) - 4.40, 7.20, 10.00
స్క్రీన్-3	టిల్లు స్క్వేర్ (తెలుగు) - 10.30, 1.30, 7.40, 10.40, భరత నాట్యం (తెలుగు) - 4.55
స్క్రీన్ -4	క్రూ (తెలుగు) - 10.30, 1.20, 7.35, ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు) - 4.10, భరత నాట్యం (తెలుగు) - 10.25
దేవి	టిల్లు స్క్వేర్ (తెలుగు)
నటరాజ్	ప్రాజెక్టు జెడ్(తెలుగు)
లలితామహల్	ది ఫ్యామిలీ స్టార్ (తెలుగు)
విజయ్	మంజుమ్మల్ బాయ్స్ (తెలుగు)

అలరించిన బాలల కవిత పఠనం



కవిత పఠనం చేస్తున్న బాలికలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని నిఖిల్ సాయి హోటల్‌లో మంగళవారం ఇందూరు యజ్ఞ సమితి, సంస్కార భారతి ఇందూరు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకలు, బాలల కవిత పఠనం, కవి సమ్మేళనం ఎంతో అలరించాయి. వేదపండితుడు మధుసూదన్ శర్మ పంచాంగ శ్రవణం చేశారు. అలాగే జిల్లా కవులు రచించిన అయోధ్య వైభవం పుస్తకావిష్కరణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మేయర్ నీతూకిరణ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఇందూరు యజ్ఞ సమితి చైర్మన్ మూడ నాగభూషణం గుప్తా మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం అందరూ బాగుండాలని ఆకాంక్షించారు. సంస్కార భారతి ప్రధాన కార్యదర్శి చామకూర శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళలను కాపాడాలని అన్నారు. వేడుకల్లో కవిత పఠనం చేసిన కవులను, బాల కవులను సన్మానించారు. నిజామాబాద్ బార్ అధ్యక్షుడు జగన్ మోహన్‌గౌడ్, న్యాయవాది రాజ్‌కుమార్ సుబేదార్, కవులు కాసర్ల నరేష్ రావు, గంట్యాల ప్రసాద్, శ్రీమన్నారాయణ చారి(విరాట్), సిర్ప గంగాధర్, చెన్న శంకర్, లక్ష్మీనారాయణ భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.



కవులను సన్మానిస్తున్న మేయర్ నీతూకిరణ్, నిర్వాహకులు

భారతీయ సంస్కృతిని కాపాడాలి



సుభాష్‌నగర్: నేటి యువత పాశ్చాత్య విష సంస్కృతి అనుసరిస్తూ, మన దేశ సంస్కృతిని మరిచిపోతున్నారని, ప్రతి ఒక్కరూ మన సంస్కృతిని కాపాడటానికి కృషి చేయాలని సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఇందూరు ఆధ్వర్యంలో నగరంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ప్రధాన వక్తగా విచ్చేసి, మాట్లాడారు. భారతీయ కుటుంబ విలువలు రాబోయే తరాలకు అందించడమే మన పండుగల యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కొంతమంది దేశద్రోహులు సీరియల్స్, సినిమాల రూపంలో మన దేశ సంస్కృతి, మన కుటుంబ వ్యవస్థ మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన సంస్కృతిని దూరం చేస్తున్న ఈ దుర్మార్గమైన కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన సంస్కృతిక కాపాడటానికే డాక్టర్ హెడ్గేవార్ ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించగా, నేడు 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుందన్నారు. వైద్యులు ధన్‌పాల్ వినయ్, గురు చరణం శ్రీనివాసులు తదితరులు ఉన్నారు